# త్రిబుల్ఐటికి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

**న్యాల్కల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 5 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ఐటికి ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచ్చితానందరెడ్డి, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ గున్నెల్లి బస్వరాజ్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. 2021-22 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యను ఆర్జించి పరీక్షలు రాసిన విద్యార్థులు శివకుమార్, పావని, క్రిష్ణ, స్వాతి, లావణ్యాలు 10/10 జిపిఏ సాధించారన్నారు. 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ప్రతిభ చాటిన 5 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ఐటికి ఎంపికవడం పట్ల ప్రధానోపాధ్యాలు, చైర్మన్ ఆనందం వ్యక్తం చేస్తూ అందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, చేయుత అందించిన పోషకులను అభినందించారు. బాసర త్రిబుల్ఐటిలో అడ్మిషన్లు అందుకున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 29న కలెక్టరేట్ల ముట్టడి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 29న కలెక్టరేట్ల ముట్టడి చేపట్టబోతున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి తెలిపారు. గురువారం 22న ప్రారంభమైన సైకిల్ యాత్ర 25న మెదక్కు చేరుకుంది. ఈ యాత్రలో వచ్చిన సమస్యలపై జూనియర్ కళాశాలలో ముగింపు యాత్ర చేయగా జగన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రవి హాజరైన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదని, వెంటనే ప్రతి విద్యార్థికి రూ.250 కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ చైతన్య సైకిల్ యాత్ర మెదక్లో నాలుగు రోజల పాటు జరిగిందని, వచ్చిన సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 29న కలెక్టరేట్ల ముట్టడి చేపట్టబోతున్నా మన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ నాయకులు అజయ్, రాకేష్, వేణు, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

# జహీరాబాద్లో ఫ్లాగ్ మార్చ్

**జహీరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాబోయే పండగ పర్వదినాలను ప్రజలు ప్రశాంతంగా, సోదర భావంతో జరుపుకునేందుకు జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఆదేశాల మేరకు గురువారం జహీరాబాద్ పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు డిఎస్పి రఘు పేర్కొన్నారు. పట్టణంలోని జాతీయ రహదారిపై ఉన్న పోలీసు ఠాణా నుంచి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ జాతీయ రహదారి గుండా పట్టణంలోని ఆయా వార్డులలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రఘు మాట్లాడుతూ రానున్న పండగల నేపథ్యంలో ప్రజల్లో మనోధైర్యాన్ని నింపేందుకే ర్యాపిడ్యాక్షన్ ఫోర్స్తో మార్చ్ ఫ్లాగ్ నిర్వహించామన్నారు. అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు తమ వంతు సహకరించాలని వినతి చేశారు. కార్యక్రమంలో సిఐ తోట భూపతి, ఎస్ఐ కే శ్రీకాంత్, పోలీసు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యాధికారి నిర్లక్ష్యంపై సభ్యుల ఆగ్రహం

**టేక్మాల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రచురించిన వార్త కథనాలపై గురువారం నిర్వహించిన టేక్మాల్ సర్వసభ్య సమావేశంలో మండల సమస్యలపై రాసిన కథనాలపై సభ్యులు చర్చించారు. గురువారం నిర్వహించిన టేక్మాల్ మండల సర్వసభ్య సమావేశానికి మండల అధ్యక్షురాలు చింత స్వప్న అధ్యక్షత వహించారు. గత నాలుగు ఏళ్లుగా మిషన్ కాకతీయ పనుల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఓ కారణమైతే అధికారుల ఆలసత్వం మరో కారణమంటూ సభ్యులు ఇరిగేషన్ డిఇ సుబ్బాలక్ష్మీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా వెల్పుగొండ గ్రామంలో కుంట కట్టలను తొలగించి అలాగే వదిలేశారని మండి పడ్డారు. దీంతో రైతులు పంటలు పండించుకోకుండా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయాన్ని వార్త కథనంలో మండలంలో ఇరిగేషన్ అధికారులు ఉన్నట్లా..? అనే శీర్షికతో ప్రచురించిన విషయం తెల్సిందే. ఈవార్త తప్పా..? అంటూ జిల్లా కోప్షన్ యూసుఫ్, ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న, మండల కోఅప్షన్ మజర్, సర్పంచ్లు నారాయణ, శ్రీనివాస్లు నిలదీశారు. నెల రోజుల్లోనసమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. చేతులు దులుపుకున్నారన్నారు. సుబ్బాలక్ష్మీ మాట్లాడుతూ సమస్య ఉంది వాస్తవమే కానీ మండల ఎఇ ఆరుణ లేక పోవడంతో తాను వచ్చానని తానకు మండల సమాచారం ఎమి తెలియదని అనడంతో తెలియకుండా రావడం ఎందుకని వారు ప్రశ్నించారు. అసలు మండలంలో మీకు స్టాప్ లేదా అని ఉంటే ఎక్కడ వారు ప్రశ్నించారు. రెండు మండలాల్లో ఉన్న వర్క్ ఇన్స్పెక్టర్లను జిల్లా అధికారులు తీసుకుపోవడం జరిగిందన్నారు. దీంతో ఇక్కడ చాల ఇబ్బంది ఉందని ఆమె చెప్పారు. ఏది ఏమైనా అధికారులు వర్క్ చేయని కాంట్రాక్టర్లను తొలగించి కొత్తవారితో పనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. టేక్మాల్ ప్రాథమిక కేంద్రానికి సుస్తి అనే వార్త కథనం నిజమే కదా అంటూ డాక్టర్ ఇందిరను నిలదీశారు. విధుల పట్ల ఇంత నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఏలా అని సభ్యులు టేక్మాల్ సర్పంచ్ సుప్రజ, మండల కో అప్షన్ మజర్, ఎంపిటీసీ వాణిలు మండి పడ్డారు. తాను ఎప్పుడు విధులకు నిర్లక్ష్యం చేయలేదని డాక్టర్ ఇందిర చెప్పారు. మండల సభకే ఆలస్యంగా వచ్చారని మళ్లీ విధులకు నిర్లక్ష్యం చేయలేదని అనడంలో ఆర్థంలేదని ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న నిలదీశారు. మీతో పాటు సిబ్బంది నిర్లక్ష్యం కూడా ఉందని ఎంపిపి మండి పడ్డారు. ఇకపై ఇలాంటివి పదే పదే రాకుండా చూసుకోవాలని ఆమె సూచించారు.

మండలంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఇంచార్జ్ మండల విద్యాధికారి నీలకంఠంను టేక్మాల్ సర్పంచ్ సుప్రజ నిలదీశారు. తాను ఏడు మండలాల ఇంచార్జ్గా ఉన్ననన్నారు. విద్యార్థులకు పెట్టే భోజనం నాణ్యతగా లేదని అది విద్యార్థులు తిన పారేస్తున్నారని మండల కోఆప్షన్ మజర్ అన్నారు. అక్షయ పాత్ర భోజన అధ్వాన్నంగా ఉందన్నారు. వెల్పుగొండ గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని అందుకు 70 స్తంభాలు అవ సరం ఉందని గత ఏడాది క్రితం విద్యుత్ అధికారులకు చెప్పిన వినిపించుకోవడం లేదని గ్రామ సర్పంచ్ నారాయణ అన్నారు. చల్లపల్లి, టేక్మాల్, బొడగట్టు గ్రామాల్లోన విద్యుత్ సమస్య ఉందని సర్పంచ్లు సభ దృష్టికి తీసుకొచ్చారు. మండల సర్వ సభ్య సమావేశాల్లోన సభ సాంప్రదాయాలను పాటించడం లేదని జిల్లా కో ఆప్షన్ యూసుఫ్ మండి పడ్డారు. సమావేశంలో జరిగే ప్రతి ఆంశాన్ని రాసి తిరిగి వచ్చే మళ్లీ జరిగే సమావేశాల్లోనవాటికి సమాధానం కూడా తిరిగి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మండల అధ్యక్షురాలు స్వప్న ఎలాంటి తీర్మాణాలు లే కుండా మండల పరిషత్ కార్యాలయంలో పనులు చేయ డం ఎంటని ఎంపిటీసీలు వాణి, హన్మంతు, మండల కోఅప్షన్ సభ్యులు మజర్లు ప్రశ్నించారు. ఎంపిపి స్వప్న మాట్లాడుకుందాం అగండి అంటూ ప్రశ్నించిన వారిని సముదాయించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇందులో ఎంపిడిఓ లక్ష్మీ, జడ్పీటీసీ సరోజ, సర్పంచ్లు, ఎంపిటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



- ఇరిగేషన్ అధికారులపై మండిపాటు
- వార్త కథనాలపై టేక్మాల్ మండల సభలో చర్చ

మండల సర్వ సభ్య సమావేశంలో అధికారులను నిలదీస్తున్న దృశ్యం

# బాధితులకు భరోసా కేంద్రాలు అండ

### సీపీ శ్వేత



భరోసా సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి భరోసా కేంద్రం పూర్తి సహయ సహకారాలను అందిస్తుందని సీపీ శ్వేత అన్నారు. భరోసా సెంటర్ సిబ్బందితో మహిళల, బాలల రక్షణ, సత్వర సేవలు అందించడానికి తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న సేవలను గురువారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడారు. జిల్లాలో ఎక్కడైనా ఫోక్సో, అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్కు అధికారులు తీసుకరాగానే చట్ట ప్రకారం వారికి అందించాల్సిన సూచనలు, సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చిన వారికి సహాయ సహకారాలు, న్యాయపరంగా సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాధితులకు ఎవరూ లేనప్పుడు సిద్దిపేట బాలసదన్లె ఆశ్రయం కల్పించాలన్నారు. ఫోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. కాంపెన్సేషన్ రాని కేసుల వివరాలు తెలియజేయాలన్నారు. 100 లేదా పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం 8333998699 నంబర్కు ఫోన్ చేసి భరోసా కేంద్రం సేవలను పొందాలన్నారు. ప్రతి నెల భరోసా సెంటర్లో వివిధ శాఖల అధికా రులతో మహిళల, బాలలకు సంబంధించిన కేసు పురోగతి ప్రభుత్వం తరపు న రావాల్సిన సహాయ సహకరాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎబీ దుర్గ, మహిళ ఎస్ఐ స్రవంతి, భరోసా సెంటర్ సిబ్బంది సౌమ్య, సోని, హరిత, భవాని, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు

### సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి తన్నీరు హరీష్రావు

**సిద్ధిపేట ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్ధిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర ఆరోగ్య,ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్రావు స్పష్టం చేశారు.గురువారం రోజున సిద్ధిపేటలోని మంత్రి నివాసంలో సిద్ధిపేట నియోజకవర్గంలోని 101 కుటుంబాలకు రూ 44లక్షల 95వేల5వందల రూాల చెక్కులను ఆయన లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాదులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని కావున జిల్లా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ యోడాదిలో సిద్ధిపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో క్యాత్ ల్యాబ్ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్బంగా పంపిణీ చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులు తమ ఖాతాలో జమ చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.సిద్ధిపేట నియోజకవర్గాన్ని కంటి సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు ,అద్దాలు సైతం అందిస్తున్నట్లు తెలిపారు.

### మైసమ్మ దేవాలయానికి భూమిపూజ

సిద్ధిపేటలోని సమీకృత మార్కెట్ సముదాయ ప్రాంగణంలో గురువారం రోజున పోచమ్మతల్లి దేవాలయానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్రావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మూడు నెలల్లో ఈ ఆలయ నిర్మాణాన్నిపూర్తి చేసి ప్రారంభించుకోవాలని కాంట్రాక్టర్కు మంత్రి సూచించారు. రాష్ట్రంలోనే సిద్ధిపేట జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది,అన్నిటిలో ఒక అడుగు ముందే ఉందన్నారు.రానున్న రోజుల్లో సిద్ధిపేట నుండి హైదరాబాద్ వెల్లే మార్గంలో సైతం మరో అధునాతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు.సిద్ధిపేటలో జరిగిన అభివృద్ధిని చూసి పోవడానికి దేశ నలుమూలల నుండి సిద్ధిపేటను చూసేందుకు రావడం సంతోషకరమైన విషయమన్నారు.



భూమిపూజ అనంతరం మాట్లాడుతున్న మంత్రి హరీష్రావు



సమావేశంలో మాట్లాడుతూ సంఘం జిల్లా కార్యదర్శి నర్సిములు

# విద్యా, వైద్యం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలి

- పేదలను విషజ్వరాల నుంచి కాపాడాలి
- ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలల్లో స్టాఫును కేటాయించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ డిమాండ్

**మునిపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మునిపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, హాస్టల్, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నర్సిములు మాట్లాడుతూ మండల కేంద్ర హాస్పిటల్లో 24 గంటలు డాక్టర్ల ను అందుబాటులో ఉంచాలని ఒకే డాక్టరు ఉండడంతో మరో డాక్టర్ కేటాయించాలని అన్నారు. ఒక హాస్పిటల్ పరిధిలోని ఒక డిడిఓ ఉండాల్సి ఉండగా నాలుగు హాస్పిటలకు ఒక డిడిఓ ఉండాల్సి ఉండగా నాలుగు హాస్పిటలకు ఒక డిడివోను కేటాయించడం వలన హాస్పిటల్లో అభివృద్ధి కావడంలేదని అన్నారు. ఈ హాస్పిటల్ పరిధిలో 8 సబ్ సెంటర్లు ఉండగా ఒక్కొక్క సబ్ సెంటర్క ఇద్దరినీ ఏఎన్ఎంలను కేటాయించాల్సింది పోగా 8 మందిని మాత్రమే కేటాయించారు. అదనంగా 8 మందిని కేటాయించాలని అన్నారు. నాలుగు పడకల హాస్పిటల్గా ఉన్నటువంటి దానిని 50 పడకలకు పెంచాలని డిమాండ్ చేశారు. మెయిల్ సూపర్వైజర్ మెయిల్ అసిస్టెంట్లు కావాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో టెస్టులు చేయాలంటే ఇబ్బందిగా ఉందని వెంటనే కేటాయించాలని అన్నారు. నైట్ వాచ్మెన్ను కేటాయిస్తూ హాస్పిటల్ పరిధిలో ఉపయోగంగా ఉంటుందన్నారు. హాస్టల్ పర్యటనలో వచ్చినటువంటి సమస్యల్లో భాగంగా వాటర్ ఫిల్లర్, రెండు సిలిండర్లు ఫెయిల్ అవ్వడంతో విద్యార్థులకు నీళ్లు తాగడానికి ఇబ్బందిగా ఉందని వెంటనే బాగుచేయించాలన్నారు. హాస్టల్కు ఒకే రకమైనటువంటి సన్నబియ్యాన్ని పంపించాలని డిమాండ్ చేశారు. హైస్కూల్లో పిఈటి, బయోసైన్స్ టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని వాటిని వెంటనే కేటాయించాలని అన్నారు. 214 మంది హైస్కూల్ విద్యార్థులు ఉండగా బాలురు 163 మంది, బాలికలు 51 మందిగా ఉన్నారని, బాలురులకు మరుగుదొడ్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు. తెలుగు మీడియా ఇంగ్లీష్ మీడియం 10 క్లాసులకు గాను 6 క్లాస్ రూమ్లు ఉన్నాయని, 4 క్లాస్ రూములు, బిల్డింగులు నిర్మించాలని అన్నారు. అంటెండర్, వాచ్మెలను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. స్కూల్ పరిసర ప్రాంతంలో గ్రామంలోని కొంతమంది సాంయత్రం తాగడం లాంటికి చేసి బాటిల్స్, ఇతర సామాగ్రి అక్కడనే పడేస్తున్నారని దీనిని గ్రామపంచాయతీ బాధ్యత తీసుకోని ఈ తాగే కార్యకలాపాలను జరకుగుండా చూడాలని అన్నారు. విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి స్టాఫ్ను వెంటనే కేటాయించి ప్రజలను ఆదుకోవాలని లేనియోడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి డి కుమార్, సుభాష్, జైపాల్, మొగులయ్య, అంతయ్య, నాగరాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సందీప్

**పటాన్చెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త:** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సందీప్ డిమాండ్ చేశారు. జీపు జాత పటాన్చెరువకు చేరుకున్న సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను కలిసి సమస్యలను వారినుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియాంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచి అందించాలని సూచించారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయి రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు పూర్తి స్థాయిలో పుస్తకాలు అందిచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వివరించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్తోనే అధ్యయన జీపు యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి మండలంలో ఉన్న విద్యార్థులను కలుసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. జీపు యాత్ర ముగిసే లోపు విద్యారంంలోని సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎర్రోళ్ల మహేష్, రజనీకాంత్, రమ్య, సాక్షి, రవి,మండల నాయకులు వంశీ, బన్నీ, వాసు, పూజిత విద్యార్థులు పాల్గొన్నారు.



జీపుజాతలో మాట్లాడుతున్న సందీప్

# రేషన్ బియ్యం పక్కదారి

- పట్టణంలో డోర్టుడోర్ తిరిగి బాహాటంగా బియ్యం కొనుగోలు
- ఇదేంటని ప్రశ్నిస్తే పోలీసుల పేరుతో బుకాయింపు
- హుస్నాబాద్ టు మధ్యప్రదేశ్, మహారాష్ట్రకు తరలింపు

**హుస్నాబాద్,ఆగస్టు 25,ప్రభాతవార్త :** పోలీసుల అండతోనే హుస్నాబాద్ ప్రాంతం నుండి మధ్యప్రదేశ్,మహారాష్ట్ర లాంటి ఇతర రాష్ట్రాలకు ప్రజాపంపిణీ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. ఇటీవల కొద్దికాలం క్రితం హుస్నాబాద్ ప్రాంతంలోని ఒక మామిడి తోటలో నిల్వ ఉంచి తరలింపుకు సిద్ధం చేస్తున్న లారీలను సిద్దిపేట టాస్క్ఫోర్స్ పోలీస్ బలగాలు అందిన సమాచారం మేరకు దాడి జరిపి పట్టుకుని స్వాదీనం చేసుకుని రేషన్బియ్యం నిల్వలతో పాటు రవాణాకు సిద్ధమైన మధ్యప్రదేశ్ లారీలను సీజ్చేసి హుస్నాబాద్ పోలీసులకు అప్పగించడం జరిగిన విషయం విదితమే.ఇది జరిగి కొద్ది మాసాలు కూడా గడవకముందే ఈ చీకటి వ్యాపారుల దందా తిరిగి పకడ్భందీగా చేపడ్తున్నట్లు సమాచారం.హుస్నాబాద్ పట్టణంలోని కొందరు బలహీనవర్గాలకు చెందిన బేరగాళ్ళతో పాటు రేషన్ డీలర్ దుకాణదారులు సైతం ఈ చీకటి దందాకు తోడ్పడుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేటతో మండలాలతో పాటు సమీపంలోని పల్లె ప్రాంతాల నుండి ప్రజాపంపిణీ బియ్యం కొనుగోలు చేసి సేకరించి దర్జాగా ఆటోల్లో తమ రహస్య ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం.హుస్నాబాద్ పట్టణ ప్రాంతం నుండే కాకుండా ఇతర పల్లె ప్రాంతాల నుండి ఆటోలో తరలిస్తుండగా పట్టణంలో సైతం సైకిల్పై బియ్యం సేకరించి నిల్వ చేసే ప్రాంతానికి తరలిస్తున్నారు.ఇంత బాహాటంగా తరలింపుకు పాల్పడుతూ ప్రధాన రహదారులపై కూడా ఆటోల్లో తరలింపు విషయాన్ని పోలీస్శాఖ అసలు గమనించడం లేదా చూసీ చూడనట్లుగా ఎందుకు వదిలేస్తున్నారని అనేది అంతుచిక్కని ప్రశ్నలా మిగులుతోంది.ఈ అక్రమ వ్యాపారానికి తోడుగా సామాజిక బాధ్యత కలిగిన పౌరులు ప్రశ్నిస్తే పోలీసులకు చెప్పుకోండంటూ దర్జాగా సెలవిస్తున్నారని పలువరు వాపోతున్నారు. ఇదే కాకుండా హుస్నాబాద్ పట్టణంలోని అక్రమ నిల్వల బియ్యంను హుస్నాబాద్ పట్టణంలోని పోలీసులకు ఎలాంటి సమాచారం లేకుండా జిల్లా టాస్క్ఫోర్స్కు సమాచారం ఇచ్చి దాడులు జరిపిన విషయంపై కూడా అక్రమ వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుని జిల్లా టాస్క్ఫోర్స్కు సైతం మామూళ్లు మాట్లాడుకుని తమ వ్యాపారాన్ని యధేచ్ఛగా సాగిసున్నట్లు తెలుస్తోంది.అయితే హుస్నాబాద్ పట్టణంలోని బియ్యం సేకరించే వ్యాపారులు ప్రతీ ఇంటికి తిరగి బియ్యం కొనుగోలును కిలోకు పదిరూపాయల చొప్పున తీసుకుని ఇతర రాష్ట్రాలకు 14నుండి 16 రూపాయల వరకు విక్రయిస్తూ రవాణా చేస్తున్నట్లు సమాచారం.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమ తాహతుకు మించి అప్పులు తీసుకువచ్చి పేదలకు అందిస్తుంటే ఇలా పేదల బియ్యంను విక్రయించేలా ప్రోత్సహిస్తూ లాభాలు గడించేందుకు పాటుపడుతున్న అక్రమ వ్యాపారులతో పాటు అండగా నిలుస్తున్న పోలీస్శాఖ తీరుపై పౌరసరఫరా విభాగం ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవరం ఎంతైనా ఉంది.అలాగే పౌరసరఫరా దుకాణదారులు సైతం అక్రమ వ్యాపారులక బియ్యం అందించకుండా పకడ్భందీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు.స్థానికంగా ఉంటున్న తహసీల్ అధికారుల పర్యవేక్షణ సైతం లేకుండా పోవడంపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి.



అక్రమంగా నిల్వ చేసిన రేషన్బియ్యం

# కేతకీలో డిఎంహెచ్ఓ ప్రత్యేక పూజలు

**ఝరాసంగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ది చెందిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో గురువారం డిఎంహెచ్ఓ గాయత్రిదేవి కుటుంబ సభ్యులు స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు వారిని శాలువ, పూలమాలలతో కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు శివప్రసాద్ స్వామి, నాగయ్యస్వామి పాల్గొన్నారు.



గాయత్రిదేవి కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

# నేడు దయల్ యువర్ డిఎం

**జహీరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రయాణీకులు తమ సమస్యలను ఆర్టీసి అధికారులకు విన్నవించుకునేందుకు ఈ నెల 26న ఉదయం 11.30 గంటల నుంచి 12స30 గంటల వరకు దయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ డిపో మేనేజర్ రజని కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జహీరాబాద్ డిపో పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసికి సంబంధించిన ఏమైనా సమస్యలు, సూచనలు ఉంటే 9959226269 నంబరుకు దయల్ చేసి చెప్పాలన్నారు.

# రామాలయ నిర్మాణానికి భూమి పూజ

**పటాన్చెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త:** దేవాలయాల అభివృద్ధికి తన వంతుగా ఎప్పుడు సంపూర్ణ సహకారం అందించేందు కు సిద్ధంగా ఉంటానని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఐనో లులో రామాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్య క్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు దశరథ్రెడ్డి, వెంకట్రెడ్డి, అంతిరెడ్డి, శంకర్రెడ్డి పాల్గొన్నారు.



కండువాలుకప్పి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

## టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేట మండలం దానంపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పి.రమేష్, పి. నాగరాణి లక్ష్మయ్య, బాలకృష్ణమ్మతోపాటు గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు లక్ష్మయ్య, పుట్ల సాయిలు, కట్ట వెంకయ్య, గాండ్ల విఠల్, కట్ట చిన్నరవి, కట్ట యాదగిరి, ఉప్పరి రమేష్, బేతయ్య, శివ కుమార్‌తో పాటు 200 మంది టీఆర్ఎస్ పార్టీలోచేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, రైతు బంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు యాదుల్ హుస్సేన్, శివాయిపల్లి సర్పంచి నరేష్, ఉప సర్పంచి అంజయ్య, మంగలి రాములు, కట్ట బాగయ్య, అడివయ్య, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**హవేళిఘనపూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జక్కన్నపేట గ్రామంలో దళితబంధు లబ్ధిదారుల యూనిట్లను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితబంధు పథకం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలన్నారు. పాడి గేదెలకు కావాల్సిన పశుగ్రాసం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ లావణ్యరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీరామ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్‌రావు, మాజీ సర్పంచి సామంతుల సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, నవీన్, పశువైద్య సిబ్బంది సల్లాహుద్దీన్, పంచాయితీ కార్యదర్శి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతి తీసుకోవాలి : ఎస్ఐ



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

**నిజాంపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలకు పర్మిషన్ తీసుకోవాలన్నారు. అలాగే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు డీజేలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. మండపాల వద్ద మద్యం తాగకూడదని, అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. ఊరేగింపు వాహనం ఇతర మతాల ప్రార్థన మందిరాల వద్ద నిలపరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని, ముఖ్యంగా ప్రజలను రెచ్చగొట్టేలా ఉపన్యాసాలు, నినాదాలు చేయరాదని సూచించారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్ కోసం సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రతాప్, రైటర్ రాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, టీఆర్ఎస్ నాయకులు గేరుగంటి లక్ష్మీనర్సింలు, పోలీస్ సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో, ఎపివోలకు సన్మానం



ఎంపీడీవో ప్రవీణ్‌ను సన్మానిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

**కొల్చారం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏపీవో మైపాల్‌రెడ్డి అధ్యక్షతన మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఈజీఎస్ పనుల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో మైపాల్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ తిరిగి మళ్లీ విధుల్లోకి వచ్చిన తరువాత ఈ రోజు మొదటి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో మైపాల్‌రెడ్డిలను సన్మానించడం జరిగిందన్నారు. బాధ్యతాయుతంగా పనులు నిర్వహిస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సత్యనారాయణ, బాల్‌రాజు, అంజం, ఆంజనేయులు, దుర్గేష్, మల్లేష్, వెంకటాపూర్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి



ఎస్టీయు కర పత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్టీయు జిల్లాఅధ్యక్షుడు ప్రణీద్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 25,ప్రభాతవార్త :** సెప్టెంబరు 15 మెదక్ ద్వారాక గార్డెన్‌లో నిర్వహించే వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ప్రణీద్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయు కరపత్రికను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు గోపాల్, పోచయ్య, శివప్రసాద్, జహిర్, జబ్బర్, గోపాల్, సత్యనారాయణ,వేణు, రాజేశ్వర్‌రెడ్డి,మహేశ్వర్, రజనికాంత్ పాల్గొన్నారు.

## చేతిరాతపై విద్యార్థులకు శిక్షణ

**టేక్మాల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధనూర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చేతి రాతపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతిరాత నిపుణులు ఎజాస్ ఆహ్మద్ సిద్దిపేట విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ ఇచ్చారు. అక్షరాలను ఇందులో మండల ఇంచార్జ్ ఎంఇఓ నీలకంఠం పాఠశాల చైర్మెన్ శాతయ్య, గ్రామ సర్పంచ్ గౌతమ్, ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య,త ఉపాధ్యాయులు వరప్రసాద్, కిరణలత, ప్రభాకర్ శ్రావన్‌కుమార్, రమేష్,నుస్రత్ బేగంలున్నారు.



చేతిరాతపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

# అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా పేదల కోసం సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులకు అందిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నారాయణ రావుపేట మండల కేంద్రంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు గురువారం రూ. 12 కోట్లతో 24 అభి వృద్ధిపనులకు ప్రారంభోత్సవాలు, శ oకుస్థాపనలు చేశారు. గ్రామంలో విలేజ్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి నూతనంగా 569 మంది లబ్దిదారులకు ఆసరా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరావుపేట మండలానికి నూతనంగా 569 పింఛన్లు మంజూరు చేశామని ఇప్పటికే4288 మందికి అసరా పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు.అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి పింఛన్లు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ. 2016 పింఛను అందించడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ ఇంటికి పెద్ద కొడుకు లాగా కులం, మతం అనే తేడా లేకుండా అందరికీ పింఛన్లు అందిస్తున్నారని తెలిపారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలో పేదింటి అడపిల్లల పెళ్లికి ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా రూ. 1 లక్ష 116 అందించడం జరుగుతుందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతుబంధు అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్దన్నా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తొలి ఫలితం నారాయణరావుపేట మండలానికే అందిందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంలోకి మార్చి విద్యా బోధన చేస్తున్నామన్నారు. నారాయణరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జడ్పీ చైర్మన్ రోజాశర్మ, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, అర్డీఓ అనంతరెడ్డి, ఎంపిపి ఒగ్గు బాలకృష్ణ, జడ్పీడిసి లక్ష్మి, సర్పంచ్ శశి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



ఓపెన్ స్కూల్ వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** చదువుకు దూరమై, చదువుకుందామనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్‌స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ వెంకటస్వామి, మీర్జాపూర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ వి.వేణుగోపాల్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌తో పాటు మండలంలోని మీర్జాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వేరు వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ చదువుకోవాలనే ఆసక్తి ఉండి 15 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓపెన్ టెన్త్,17 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఇంటర్ మీడియట్‌లో అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ మీడియట్ చదివే విద్యార్థులకు ఒకే సంవత్సరంలో పూర్తవుతుందన్నారు.అడ్మిషన్లతో పాటు పూర్తి వివరాల కోసం ఈ నెల 31లోపు 9490220271కు సంప్రదించాలని సూచించారు.

## విశాలమైన స్థలంలో పంచాయతీ భవనం నిర్మించాలి

-హుస్నాబాద్ ఎమ్మెల్యేకు విన్నవించిన సముద్రాల గ్రామస్థులు



ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను కలిసిన సముద్రాల గ్రామస్థులు

**కోహెడ, ఆగస్టు 25, ప్రభాతవార్త :** మండలంలోని సముద్రాల గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రస్తుతం ఉన్న స్థలంలో కాకుండా విశాలమైన ప్రదేశంలో నిర్మించడానికి కృషి చేయాలని కోరుతూ గురువారం సముద్రాల గ్రామస్తులు హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కలసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మెన్ కొల్ల రాంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గుండ తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చాడ శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు గోపగోని సుభాష్‌గౌడ్, మండల ప్రచార కార్యదర్శి గడ్డం బాపురెడ్డి, వార్డు సభ్యులు గుండ రాము, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుండ ప్రవీణ్, ఎల్లం, బొల్లం అంజి, ఉప్పుల దేవేందర్, సంగెం శ్రీధర్, పవన్‌చారి, శ్రీకాంత్, శేఖర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 25(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని నబీనగర్ గ్రామానికి చెందిన మంద సాయిలు బుధవారం ప్రమాదవశాత్తు హైమాక్స్ లైట్ల స్తంభంపై నుంచి పడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, చాట్లపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## హుస్నాబాద్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ...!

-బిజెపిలో చేరిన నియోజకవర్గ ఇన్‌చార్జి బొమ్మ శ్రీరామ్

**హుస్నాబాద్, ఆగస్టు 25,ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని చెప్పక తప్పడం లేదు. 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న కుమారుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గురువారం ఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర ఇంచార్జీ తరుణ్‌చుగ్ సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే బరిలో నిలిచేందుకు ప్రయత్నం చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం టికెట్టు ఇవ్వకపోవడంతో స్వలాభం కోసం అతడు కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరి, ఇటీవల తిరిగి కాంగ్రెస్ చేరడంతో మనస్తాపానికి గురైన శ్రీరామ్ అనుచరులతో సహ బిజెపిలో చేరినట్లు స్పష్టమౌతుంది.ఏది ఏమైనా కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఒంటరిగా పోరాడి నలబై వేల సభ్యత్వాలు చేసిన నాయకుడు శ్రీరామ్‌చక్రవర్తి నేడు కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరడంతో పార్టీలోని సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు.ఏది ఏమైనా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పార్టీని వీడడం పట్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ముసలం పుట్టడంతో పాటు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

'వార్త'కు స్పందన

## త్వరలో రామవరం ప్రభుత్వ ఆసుపత్రిపై విచారణ

జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్



వైద్యులతో మాట్లాడుతున్న ఎంపిటిసి లింగాల శ్రీనివాస్

**హుస్నాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** గురువారం అక్కన్నపేట మండలం లోని రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'సమయ పాలన పాటించని డాక్టర్లు' శీర్షికతో 'వార్త'లో ప్రచురించిన కథనానికి జిల్లా వైద్యాధికారి డా కాశీనాథ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రామవరం ఆసుపత్రిపై త్వరలో విచారణ నిర్వహించి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఆసుపత్రిని సందర్శించిన ఎంపిటిసి...**

రామవరం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు సమయ పాలన పాటించడం లేదని ప్రభాతవార్తలో కథనం ప్రచురించడంతో స్పందించిన ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ గురువారం ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడారు. రామవరం గ్రామం చుట్టూ గిరిజన తండాలు ఉన్నాయని ప్రస్తుతం సీజనల్ వ్యాదులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో వైద్యులు సమయ పాలన పాటించి పేద మధ్య తరగతి రోగులకు బాసటగా నిలవాలని సూచించారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నారాయణ

**చేర్యాల, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాత్రు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చేర్యాల మండలం అకునూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొడ్తదండి నారాయణను సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ సూచన మేరకు నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి గురువారం తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తమను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ చేర్యాల పట్టణ అధ్యక్షులు మేర్గోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాళ్లబండి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీహరి నారాయణను అభినందించారు.

# పేదలు, దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

**కొమురవెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

పేదలు, దళితుల ఆధీనంలో ఉన్న అసైన్మెంట్, తదితర భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, టిడిపి, సిపిఎం పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ తరతరాలుగా పేదలు కాస్తుకుచేసుకుంటున్న అసైన్డ్ భూములతోపాటు ఇతరభూములకు ధరణిలో పాస్ పుస్తకాలు రాలేదని, దీనివల్ల పేదల భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మోసం చేసిందన్నారు.ప్రభుత్వం భూములు ఇవ్వకున్నా పర్వాలేదు కానీ ఉన్న భూములు లాక్కునే ప్రయత్నం చేయవద్దన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదల అధీనంలో ఉన్న భూములకు పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనకరాజు, అంజిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు రాములు, చారి, సత్తిరెడ్డి, బాలకిషన్, భాస్కర్, దాపరి ప్రశాంత్ పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటిద్దాం-అధిక దిగుబడులు పొందుదాం

**మనూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తతో సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొందే అవకాశాలు ఉంటాయని ఏడిఏ కరుణాక్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని ఎల్గోయి గ్రామంలో రైతులు సాగుచేసుకుంటున్న వానాకాలం పంటలను పరిశీలించారు. పంటల దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పిఎం కిసాన్ పథకంలో అర్హులైన రైతులు ఆగస్టు 31వ తారీఖు వరకు ఈ-కేవైసి విధిగా చేసుకోవాలన్నారు. ఈ-కేవైసి చేసుకున్న రైతులకు మాత్రమే వారి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ అవుతుందని, అందుకు ఈ-కేవైసి చేసుకోని రైతులు వెంటనే మీ-సేవా కేంద్రాల్లో ఈ-కేవైసి చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఏఇఓ ప్రవీణ్‌కుమార్, రైతులు గుండన్న ఉన్నారు.

**పంటలను పరిశీలించిన ఏడిఏ**

**న్యాల్‌కల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

రైతులు సాగుచేస్తున్న పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి గురువారం పరిశీలించారు. మండలంలోని చినిగేపల్లి గ్రామాన్ని భిక్షపతి సందర్శించి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పంట దిగుబడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పత్తి పంటకు పేను బంకతెగులు ఆశించినట్లు గుర్తించామన్నారు. ఆకుల అడుగు భాగం నుంచి రసం పీల్చి ఆకులు దొనెలుగా మారి మొక్క ఎదుగుదల కుంటు పడుతుందన్నారు. పేను బంక తెగులు నివారణకు ఏసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటకు పచ్చదోమ తెగులు సోకితే నివారణకు ఎసిఫెట్ 1.5 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.వ్యవసాయ అధికారులు సూచించిన సూచనలు పాటిస్తూ పంటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణ అధికారులు షరీఫ్, రైతులు మాజిద్, లాలప్ప, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులపై దాడిచేస్తాననడం దారుణం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 25,ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం నల్గొండలో ఓ వర్గానికి చెందిన వ్యక్తులు గుండాలుగా వ్యవహరించి ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులను చంపేస్తానని బహిరంగంగా నినాదాలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం హాస్యాస్పదంగా ఉందని భాజాపా మండల అధ్యక్షుడు మంగళి యాదగిరి అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాజాపా నాయకులు పట్లోరి పోగుల రాజు, మూర్తి అశోక్, వనంనర్సింలు, మహెందర్, భూపాల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 9 మండలాల్లో 70 భగవద్గీత పాఠశాలలు

**న్యాల్‌కల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మొక్కై వంగనిది మ్రానై వంగదు అన్న సత్యాన్ని గ్రహించి చిన్ననాటి నుంచే హిందూ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు సంగారెడ్డి జిల్లాలోని 9 మండలాల్లో భగవద్గీత పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. జిల్లాలోని న్యాల్‌కల్ మండలంతో పాటు నారా యణఖేడ్, పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, కల్హేర్, నాగల్‌గిద్ద, నిజాంపేట, రేగోడ్, అందోల్ మండలాల్లో 70వరకు భగవద్గీత పాఠశాలలు కొనసాగుతున్నట్లు శ్రీమత బ్రహ్మానంద మయి ట్రస్టు జిల్లా డైరెక్టర్ ఓంకార్‌యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌జీ, దుర్యోదన్, నవీన్, సాయికుమార్, రాంసింగ్, కళావతి, పోచయ్య, మౌనిక, మల్లీశ్వరి, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుక



బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 25,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బిందేశ్వరప్రసాద్ 104వ జయంతి వేడుకలను యాదవ చైతన్య రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్ల దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై మాట్లాడుతూ బిసిల కోసం బీపీ మండల్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు మ్యాదరబోయిన వేణుయాదవ్, వల్లపు రాజు, బొజ్జ హరీష్, బిసి నాయకులు మేకల వీరన్న యాదవ్, పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, కొమురయ్య, మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముల బాబుకు ఘన నివాళి




కొమ్ముల బాబు చిత్రపటానికి పూలమాల వేస్తున్న సిపిఐ నాయకులు

**హుస్నాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కొమ్ముల బాబు పదవ వర్ధంతిని గురువారం సిపిఐ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి, సుదర్శనచారి, విద్యార్థి యువజన నాయకులు జనగాం రాజ్ కుమార్, చింతకింది కుమార్, గడిపె సుజిత్, శోభ, అక్బర్, చంద్రయ్య పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**బెజ్జంకి, అగస్టు 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిల్లపూర్, గుగ్గిళ్ల, దాచారం, బెజ్జంకి, పోతారం, చీలాపూర్‌పల్లి, గుండారం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలువురు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు. ఆయన వెంట ఎంపిపి లింగాల నిర్మల, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, వైస్‌చైర్మన్ లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు అన్నాడి సత్యనారాయణరెడ్డి, చింతలపల్లి సంజీవరెడ్డి, కవ్వ లింగారెడ్డి, పెంటమీది శ్రీనివాస్,సీతలక్ష్మి, కనగండ్ల రాజేశం, టిఆర్ఎస్ నాయకులు చింతకింది శ్రీనివాస్‌గుప్తా, బోనగిరి శ్రీనివాస్, ఎల శేఖర్, బాబు, దీటి రాజు ఉన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**పాపన్నపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ విజయ్‌నారాయణ కుమార్ కథనం ప్రకారం... పొడ్చన్‌పల్లి గ్రామానికి చెందిన తిమ్మన్నగారి శ్రీకాంత్‌రెడ్డి (33) వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. 13 సంవత్సరాల క్రితం కుర్తివాడ గ్రామానికి చెందిన రూపతో ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే 2 సంవత్సరాలక్రితం భార్య రూప గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోవడంతో మనోవేదనకు గురయ్యాడన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వద్ద పలుమార్లు భార్య విషయమై మనోవేదన పడుతూ బాధపడేవాడన్నారు. జీవితంపై విరక్తి పొందిన శ్రీకాంత్‌రెడ్డి గ్రామ శివారులోని తన కోళ్ల ఫారమ్ వద్దకు వెళ్లి ఇనుప రాడ్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ విజయ్‌నారాయణ కుమార్ తెలిపారు. మృతుడి తండ్రి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## కడుపు నొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

**బెజ్జంకి, అగస్టు 25, ప్రభాతవార్త:** కడుపు నొప్పి భరించలేక యువతి అత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని వడ్లూరు గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ ఆవుల తిరుపతి కథనం ప్రకారం.. సుస్మిత (20) కొద్దిరోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుందని తండ్రి తెలిపాడు. స్థానికంగా ఉన్న అర్ఎంపి వద్ద చికిత్స తీసుకున్నా ఫలితం లేకపోవడంతో రెండు రోజుల్లో ప్రైవేటు అసుపత్రికి తీసుకెళ్తామని సర్ది చెప్పి ఉదయం పొలం పనులకు వెళ్ళామని తిరిగి వచ్చి చూసేసరికి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని తండ్రి చెప్పారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అవుల తిరుపతి తెలిపారు.

## పాడి గేదె మృతి.. రూ. లక్ష నష్టం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 25,ప్రభాతవార్త:** దళిత బంధు పథకం ద్వారా మంజూరైన పాడి గేదే మృతి చెందిన సంఘటన మండల పరిధి చందంపేటలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నర్సింలు కొన్ని నెలల క్రితం దళిత బంధు పథకం ద్వారా డైరి యూనిట్ మంజూరైంది. కాగా అతడు పాడి గేదెలను ఖరీదు చేశాడు. ఓ గేదే గర్భంతో ఉండగా ప్రమాదవశాత్తు తీవ్ర రక్త స్రావమై మృతి చెందింది. పాడి గేదే విలువ లక్ష రుపాయలు ఉంటుందని నర్సింహులు తెలిపారు.



మృతి చెందిన పాడి గేదే

# 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి



**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏఐసీసీ పిలుపుమేరకు సెప్టెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని డిసిసి అధ్య క్షులు తూంకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో నిత్యావసర సరుకుల ధరలు అకాశాన్నంటుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కేంద్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర సర్కారు పేద లను దోచి అదాని, అంబానీలకు ముట్టచెపుతుంద న్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు చీటికి మాటికి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ పేద లకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. పేదలకు అండగా నిలువాల్సిన కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 4న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించేకార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ సర్కారు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ అన్నారు. సమావేశంలో నాయకులు ప్రవీణ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, గిరికొండల్ రెడ్డి, బొమ్మల యాదగిరి, ఎం.డి.ఇమామ్(అత్తు), డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, మిట్టపల్లి గణేష్, బిక్షపతి, శంకర్, నరేందర్, రాములు, చందు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రవల్లిలో వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

## వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ

**మర్కుక్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి ఎస్సీ కాలనీలో 40వేల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి గురు వారం సర్పంచ్ భాగ్యబిక్షపతి, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో తక్కువగా నీటి సర ఫరా జరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం చర్యలు చేపట్టినట్లు పేర్కొ న్నారు.కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ తిరుమల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కనకయ్య, వార్డు సభ్యులు పర్శరాం, నవీన్, రేణుకమల్లేశం, లాస్యనవీన్‌రెడ్డి, భాగ్యలక్ష్మిశ్రీశైలం, సుజాతయాదగిరి, నాయకులు వెంక టయ్య, ఆంజనేయులు, శ్రీను, స్వామి, బాల్‌నర్సయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

## ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థికి ప్రోత్సాహకం

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**



విద్యార్థికి చెక్కును అందిస్తున్న దృశ్యం

ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థి చెన్నూరు సుభాష్‌చంద్ర ఇటీవల హ్యాండ్ బాల్ పోటీలో అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా గురువారం విద్యార్థికి కావాల్సి ఆర్థిక సహాయాన్ని ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసి యేషన్ వారు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ రవిందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ అమెరికాలో ఉన్న రాష్ట్రానికి చెందిన వారు విద్యార్థి ఆర్థిక పరిస్థితితోపాటు ప్రతిభను గుర్తించి లక్ష రూపాయలు ప్రోత్సాహకం అందిం చడం సంతోషకరమైన విషయమన్నారు.విద్యార్థికి ఈ సహకారం అందిం చేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్‌ను ఆయన అభినందించారు.

## విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

**కొమురవెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిఇఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మం డల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు యూని ఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్నా భోజనం అందించడం జరుగుతుందన్నారు. అయన వెంట సర్పంచ్ సార్ల లతాకిష్టయ్య, జడ్పీటిసి సిద్దప్ప, ఉప సర్పంచ్ కొండా శ్రీధర్, ఎస్ఎంసి చైర్మన్ సతీష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ**



రైతులకు బి ందుసేద్యం పరికరాలను అందిస్తున్న జడ్పీచైర్మన్,

**చిన్నకోడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమానికి టిఆర్ఎస్ సర్కారు కృతనిశ్చయంతో పని చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో గురు వారం ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి రైతులకు బిందు సేద్యం పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దేశం లో ఎక్కడ లేనివిధంగా సిఎం కెసిఅర్ రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియో గం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బంధు లాంటి పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బిందు సేద్యం పరికరాలు రైతులకు అందిస్తున్న సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణలత శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి సరితా పర్శరాములు, టిఅర్ఎస్ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన దేగల బాలరాజయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్యముదిరాజ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయనతోపాటు పాములపర్తి ఉపసర్పంచ్ పద్మనర్సింలు, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కర్ణాకర్, నాయకులు స్వామి, ప్రభాకర్‌లు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన రాజంగారి నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెం దాడు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబా లకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. వీరితోపాటు చెక్కల రాములు, మ్యాకల శ్రీనివాస్, శ్రీగిరిపల్లి కృష్ణ, రాజంగారి బాబు, కొండనోళ్ల నర్సయ్య, రాజంగారి కిష్టయ్య, ముత్యాలు, కర్రోళ్ళ నర్సింలు, లక్ష్మణ్ ఉన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

**రాయపోల్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి సిఎం సహాయనిధితో ఎంతో మేలు జరుగుతుందని గ్రామ సర్పంచ్ మద్ద ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన తిగుళ్ల ఏసుమణికి రూ. 20 వేలు, నర్ర పోషల్‌కు రూ. 20 వేలు, సైసు స్వామికి రూ. 20 వేలు, బిళ్లకొదురు వెంకటయ్యలకు రూ. 60 వేల సిఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సర్పంచ్ మద్ద ప్రవీణ్ వారికి చెక్కులను అందజేసారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తీగుళ్ల లచ్చయ్య, వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న దృశ్యం



సిఐ వీరప్రసాద్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న వలియొద్దీన్

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై గజ్వేల్‌లో ఫిర్యాదు

**గజ్వేల్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** ముస్లింల మనోభావాలు దెబ్బతీసేవిధం గా ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో వైరల్ చేశారని ఆరోపిస్తూ గురువారం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ వీరప్రసాద్‌కు మైనార్టీ నేత వలియొద్దీన్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత ఘర్షణలు రెచ్చగొట్టేవిధంగా వ్యవహరిస్తున్న రాజాసింగ్‌ను వెంటనే అరెస్ట్ చేసి శాంతిభద్రతలు కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మత ప్రవక్తను కించపరిచేవిధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ ముస్లీం సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మత సామరస్యం దెబ్బతీసేవిధంగా వ్యవహరిస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

## దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

**గజ్వేల్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** పట్టణంలోని బీడీ కాలనీలోని ప్రత్యేక అవసరాలుగల దివ్యాంగ పిల్లలకు గురువారం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కళ్యాణ్‌కార్ నర్సింగరావు సొంత ఖర్చులతో బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగ పిల్లలను ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో చేరదీయాలన్నారు. వారికి తోడ్పాటు అందించాలని, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమా లను మరింత మెరుగుపరిచేవిధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. దివ్యాంగ పిల్లలకు ఆట వస్తువులు మరియు మౌలిక వసతులు మెరుపరిచేవిధంగా మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ సునీత, ఆర్టీసీ కండక్టర్ ఆర్‌పి.రెడ్డి, డ్రైవర్ బిక్షపతి, అమరేందర్‌రావు, లక్ష్మినర్సింహ్మారెడ్డి, తాళ్ళ నాగరాజుగౌడ్, జంగం వెంకటగౌడ్, మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి: టిపిటిఎఫ్



పెద్దచింతకుంట పాఠశాలలో టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**నర్సాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్న తుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి. సంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నర్సాపూర్ మండలం లో టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్ల పాఠశాల విద్యను నిర్వీర్యం చేస్తుందన్నారు.పాఠశాల విద్యను నిర్వీర్యం చేసే చర్యలు మానుకొని ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల్లో విద్యావాలంటీర్లను మంజూరు చేయాలని. పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించాలని, మద్యాహ్నా బోజన పథకం బిల్లులు వెంటనే చెల్లించాలని అదేవిదంగా పాఠశాల్లో స్కావేంజర్‌లను నియమించాలన్ని తదితర డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల న్నారు. బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలన్న తదితర సమస్యలను వెంటనే ప్రభుత్వం ప్రకటించాలన్నారు. అదేవిదంగా టిపిటిఎఫ్ అధ్వర్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని వివిద పాఠశాలల్లో టిపిటిఎఫ్ సభ్యత్వాలను చేయించారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొహిజొద్దీన్, మండల అధ్యక్షులు ఎల్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగ భూషణం, మండల ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, ఆగస్టు 25, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అనంతరం గ్రామానికి చెందిన జింక మహిపాల్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి అండగా నిలుస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతారం సర్పంచ్ దీపా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు కుల మతాలకు అతీతంగా ప్రతి పేదవారికి నియోజకవర్గంలో ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ పేదవారి ఆనందం తన ఆనందంగా పొందుతూ చిట్కుల్ సర్పంచ్ టీఆర్ఎస్ నాయకుడు ఆర్థిక సహాయం చేస్తూ ఆదుకుంటున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం సర్పంచ్ చిమ్ముల దీప నరేందర్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ స్వరూప, లక్ష్మణ్, గుమ్మడిదల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారల మల్లేశం, జింక గోపాల్, తుజాలుపూర్ వీరేష్, బుద్ధుల అశోక్, ఉట్ల యాదవరెడ్డి, తలారి రవి, జింక రమేష్, తలారి నర్సింలు యాదగిరి, అశోక్, కొమ్ము పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం ఉంటే ఎవరైనా సహాయం చేయవచ్చు

**- బిజెపి నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి**

**కొందుర్గు, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** సేవాబావం అనేది మనిషి యొక్క ఆస్తులకు, అంతస్తులను బట్టి కాదని, మనస్సులో సేవా దృక్పదం ఉంటే ఎవరైనా సహాయం చేయవచ్చుని బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్దన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకా లను పార్టీ సీనియర్ నాయకులు అందెబాబయ్యతో కలిసి నోటు పుస్తకాలను బహుకరించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిన పల్లెమోని గోపా ల్‌తో కలిసి అందజేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు తనకు తోచనింత సహాయం చేస్తున్న గోపాల్‌ను శ్రీవర్దన్‌రెడ్డి, అందెబాబయ్యలు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోమరబండ శ్రీశై లం, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి శివారెడ్డి, నాయకులు బోయ శంకర్, శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గొర్రె వెంకట్‌రెడ్డికి నియామకపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## ఆత్మకమిటీ చైర్మన్‌గా గొర్రె వెంకట్‌రెడ్డి

**నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**నర్సాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** నర్సాపూర్ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ అనుభంద ఆత్మ కమిటీ చైర్మన్‌గా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన గొర్రె వెంకట్‌రెడ్డిని నియమిస్తూ గురువారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి నియామకపు పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ తో పాటు కమిటీ సభ్యులను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గొర్రె వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకుగాను రైతుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. మంత్రి మారీష్‌రావు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రావు, ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి. పద్మాదేవేందర్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆత్మ కమిటీ చైర్మన్‌గా గొర్రె వెంకట్‌రెడ్డి నియామకం కావడం పట్ల నర్సాపూర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఎ సురేఖ, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు డి.అశోక్‌గౌడ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పెద్ద చింతకుంట సర్పంచ్ గుండ శివకుమార్ తదితరులు ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డిని పూల మాలలతో, శాలూవాలతో ఘనంగా సన్మానించారు.

## నిజాంపేటలో కుల బహిష్కరణ ఐదు కుటుంబాలపై వేటు



కుల బహిష్కరణకు గురైన బాధితులు

**నిజాంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కురుమ కుల స్తులు కుల బహిష్కరణకు పాల్పడ్డారు. ఐదు కుటుంబాలపై కుల బహిష్కరణ వేసినట్లు బాధితులు తెలిపారు. బక్కోళ్ల మల్లయ్య తండ్రి నాగయ్య, బక్కల ఎల్లయ్య తండ్రి మల్లయ్య, బక్కోళ్ల శివకుమార్ తండ్రి రాజమల్లయ్య, బట్ట కొమురయ్య, తండ్రి ముత్తయ్య, శెనగపల్లి తండ్రి బయ్యయ్య, వీరిని అదే కులానికి చెందిన మరికొందరు కుల బహిష్కరణ చేశారు. మాతో ఎవరు మాట్లాడిన వారికి కూడా బెదిరింపులకు గురిస్తున్నారని బాధితులు తెలిపారు. కుల బహిష్కరణై 15 రోజులు అవతుందని మా కుటుంబలు మనోవేదనకు గురవుతున్నాయని, కుల బహిష్కరణకు కాబడి దాదాపు 15 రోజులు అవుతున్నదని మా కుటుంబలు మనోవేధనకు గురవుతున్నాయని కుల బలహిష్కరనణ చేసిన వారిపై చట్టపరమైన కేసులు చేసి మాకు న్యాయం చేయాలని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి కుల బహిష్కరణ ఫిర్యాదుపై ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి ని వివరణ అడగగా ఫిర్యాదు అందిన విషయం వాస్తవమే నాని కుల బహిష్కరణపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

## ఎస్ఎస్ఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు విరాళం

**సదాశివపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆత్మకూర్‌గౌని ఎస్ఎస్ఆర్ వినాయక్ యూత్ అసోసియేషన్ సౌండ్ బాక్స్‌ల నిమిత్తం 12వ వార్డు కౌన్సిలర్, సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్య క్షులు పులిమామిడి రాజు రూ. 79,200 విరాళంగా అందజేశారు. ఎస్ఎస్ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎంఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయం గా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం పాలన సాగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసు కుందామని, వారి సహాయ సహకారాలతో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, మంచి ప్రణాళికలతో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చాద శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, తెరాస నేతలు చాకలి శ్రీనివాస్, వడ్ల నరేష్, చాద శ్రీనివాస్, కుర్మ సంఘం నాయకులు బీరయ్య, బాలయ్య, అయిలయ్య, అయ్యాలం, సంతోష్, భూమయ్య, బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మాస శివరాత్రి వేడుకలు

**-శివ నామ స్మరణతో మార్మోగిన క్షేత్రం**

**వర్గల్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీస్వయంభు శంభులింగేశ్వర దేవాలయంలో గురువారం మాస శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు వీరభద్రయ్యస్వామి నేతృత్వంలో స్వయంభూ శంభులింగేశ్వరునికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, పంచాక్షరి మంత్రము, అర్చనలు, లక్ష మారేడు దళ అర్చన, దీపారాధన, పాయస నివేదన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహా శివుడికి అభిషేక ప్రియుడిగా ప్రసిద్ధికెక్కగా, వివిధ రకాల అభిషేకాలు నిర్వహిస్తే కోరిన కోరికలు తీర్చనున్నట్లు పురాణాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా పంచామృతంతో అభిషేకం చేస్తే ఇతి బాధలు తొలగిపోతాయని, శివుడు తాండవం చేస్తాడని ప్రతీతి. లయకారకుడైన మహాశివుడి అనుగ్రహం కోసం భక్తులు మాస శివరాత్రి వేడుకల్లో పాల్గొంటే అంతా మంచే జరుగు తుందని నమ్మకం. దీనిని దృష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో ఆలయ సముదాయం శివనామ స్మరణతో మారుమోగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## జూనియర్ సివిల్ జడ్జికి సన్మానం



జడ్జిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

**గజ్వేల్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిఫ్ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటమల్లిక్‌సుబ్రహ్మణ్యశర్మ బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సమావేశాన్ని గురువారం ఏర్పాటుచేసి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధిరాజు ఆధ్వర్యంలో శాలువాతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బాలముకుందరెడ్డి, అశోక్ రెడ్డి, కాశిప్రసాద్, శ్రీనివాస్‌రావు, ప్రశాంత్, ఎన్నెల్లి స్వామి, అరుణ్, నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎఫ్‌డిసి చైర్మన్

**గజ్వేల్, ఆగస్టు 25 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గురువారం మీసేవ కేంద్రాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ కేంద్రం ద్వారా ప్రజలు, విద్యార్థులు రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, 6వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, రహీం, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు స్వామిచారి, గుంటుకు రాజు, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి


**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE: CITY CIVIL COURT: HYDERABAD. AT HYDERABAD**
**O.S.NO.580 OF 2019**

**BETWEEN:**
G.SURENDER REDDY ... **Plaintiff**
**AND**
**RAJAMANI AND OTHERS** ...**Defendants**

**To**
M/s.Surya Vamshi Estates, Rep. by Managing Partner Naga Raju, S/o.M.V.Suryanarayana Raju, Aged about 60 Years, Occ: Business, R/o. Flat No.201, Alluri Commercial Complex, KPHB Colony, Kukatpally, Hyderabad. ...**(Defendant No.4)**

Sir,
Please take notice that on the O.S.580 of 2019 filed for Partition suit against Defendants/ Respondents on the file Chief Judge: city civil court: Hyd, at Hyderabad since you have evaded to receive notice/ summons, the Hon'ble Court ordered to issue notice/summons to you by way publication of notice/ summons and the same is posted for your appearance on 22-09-2022 at 10.30a.m, failing which the petition will be decided ex-parte against you.

(By the Order of the Court)
**PADALA PRAVIN KUMAR**
Advocate
Hyderabad
**Cell No. 9848721264**

**PUBLIC NOTICE**

The General public hereby informed that pertains to **Sri. SOKKAM SURESH S/o Sri. NARSIMLU,** aged about 31 years, Occ: Business, R/o Muthrajpally, Gajwel Mandal, Siddipet District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. SOKKAM SURESH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C. House Bearing No.3-76, (Assessment No. 320618300376) in Gramakantam, admeasuring 163 Sq.yds., (House Constructed plinth area 396 Sft), Situated at Gollapally (Udaypur) (Revenue Ramaram) Village, Raypole Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak at Sangareddy, Telangana State and bounded by: North: Open Place of Sokkam Shankaraiah, South: House of Sokkam Anasurya, East: Road, West: Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General public hereby informed that pertains to **Smt. GADDAM KAVITHA W/o Sri. GADDAM UPPALAIAH,** aged about 34 years, Occ: Business, R/o H.No.8-9, Jagadevpur Village and Mandal, Siddipet District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. GADDAM KAVITHA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.23, admeasuring 183.33 Sq.yds., or equivalent to 153.28 Sq.mts., in forming part of in Survey No.130/ 1/1, 130/ 1/2, 130/ 1/4, Situated at Gajwel Village, Gajewel-Pregnapur Municipality, Gajwel Mandal, Siddipet District, Reg. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak (Sangareddy), M.P.P. Gajwel, Z.P.P. Siddipet, Telangana State and bounded by: North: Plot No.22, South: Plot No.24, East: Plot No.17, West: 30' Wide Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General public hereby informed that pertains to **Sri. BANDANADAM VIJAY SAGAR S/o Sri. BANDANADAM CHINNAIAH,** aged about 35 years, Occ: Business, R/o H.No.3-29, Alirajpet, Jagadevpur Mandal, Siddipet District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. BANDANADAM VIJAY SAGAR** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot, in Survey No. 146/ 2, admeasuring 205 Sq.yds., or equivalent to 171.40 Sq.mts, Situated at Alirajpet Village and Grampanchayath, Jagadevpur Mandal, Siddipet District, Reg. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak (Sangareddy), M.P.P. Jagadevpur, Z.P.P. Siddipet, Telangana State and bounded by: North: House of Lurduma Reddy, South: House of Alfonsa Reddy, East: House of P. Jaya Raju, West: House of Donor (B.CHINNAIAH) and C.C. Road to 8 Feet way Donee only.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



కార్మికుడి కుటుంబానికి చెక్కును అందజేస్తున్న దృశ్యం

## కార్మికుడి కుటుంబానికి రూ. 21 లక్షలు

**పటాన్‌చెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కిర్బీ పరిశ్రమ కార్మికుడు కృష్ణారావు కుటుంబాన్ని పరిశ్రమ యాజమాన్యం చేయూత అందించడం శుభపరిణామమని పరిశ్రమ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు జె మల్లేశ్వర్ అన్నారు. మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో గల కిర్బీ పరిశ్రమ ఆవరణలో గురువారం బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వర్ మాట్లాడుతూ పరిశ్రమలో పనులు చేసే కార్మికులు అకాల మరణం పొందితే యాజమాన్యం తామున్నామంటూ ముందుకు రావడం కార్మికుల కుటుంబాల్లో భరోసా ఇస్తుందన్నారు. పరిశ్రమ హెచ్‌ఆర్ జీఎం రాహుల్, కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్య, వైస్ ప్రెసిడెంట్ రాజమహేంద్ర, నాయకులు శ్రీనివాస్, నాగప్రసాద్, ఏడుకొండలు, సుధాకర్, లకాన్, శ్యామ్, విఠల్, శంకర్ పాల్గొన్నారు.

## కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం



కిష్టారెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు

**నారాయణఖేడ్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఖేడ్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయమని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ మాజీ డైరెక్టర్ పి.జైపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఖేడ్ మండలం పంచగామలో కిష్టారెడ్డి 7వ వర్ధంతి సభ కుటుంబ సభ్యులు నిర్వహించారు. కిష్టారెడ్డి చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గాలయ్య, విఠల్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ సభ్యులు నగేష్‌షెట్కార్, కిషన్ రావు న్యాయవాది, భోజిరెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి : ఎమ్మెల్యే



బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఖేడ్ మండలం జూకల్ శివారులో గల మహాత్మాజ్యోతి బాపులే బాలుర గురుకుల పాఠశాల పెద్దశంకరంపేటలోని విద్యార్థులకు అజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లను, యూనిఫాం, ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్, కంగ్గి మండల తెరాస పార్టీ నాయకులు గంగారామ్, మాజీ ఎంపీటీపీ ముజమ్మిల్, ప్రిన్సిపాల్ లక్ష్మన్‌గౌడ్, ఏటీపీ శ్రీ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలి

**విగ్రహ ప్రతిష్ఠాపనలో కాటా శ్రీనివాస్ గౌడ్**



అమ్మవారిని దర్శించుకుంటున్న కాట శ్రీనివాస్ గౌడ్

**రామచంద్రాపురం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలి మెల తాండా గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంభిక మాత, సందు గూడెం గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలు, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్ర మాలను గురువారం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వ హించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయల కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఆయ నకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు, రాధాక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహేష్, నర్సింలు గౌడ్, ఎర్రయ్య, లక్ష్మయ్య, బాలు నాయక్, శాంతయ్య, లక్ష్మణ్ గౌడ్, శ్రీను, లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

**నర్సాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** వినాయక చవితి పండగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ గంగరాజు పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో రాబోయే వినాయక చవితి పండగ సందర్భంగా ఎస్ఐ గంగరాజు అధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఈ పండగను జరుపుకోవాలని అదేవిదంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈకర్యాక్రమంలో ఎస్ఐ గంగరాజు, ఎస్ఐ 2 శ్రీనివాస్, విధ్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది.పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### లైనోవో నుంచి యోగా,లెజియన్ ల్యాప్‌టాప్‌లు

లెనొవో తమ భావితరపు జ్యువెల్ క్రాఫ్టెడ్ యోగా సిరీస్‌ను విడుదల చేసింది. వీటితో పాటుగా యుద్ధానికి సిద్ధంగా ఉన్నటువంటి లెజియన్ ఐడియా ప్యాడ్ గేమింగ్ ల్యాప్ టాప్‌ను విడుదల చేసింది. ఇవి తమదైన శైలిలో వినియోగదారులు మరింతగా చేసేందుకు తగిన సాధికారితను అందిస్తాయి. ఈ శ్రేణి ల్యాప్‌టాప్‌లో లెజియన్5ఐ, లెజియన్ 5ఐప్రో, లెజియన్ స్లిమ్ 7ఐ, ఐడియా ప్యాడ్ గేమింగ్ 3ఐతోపాటుగా యోగా 9ఐ,అన్ని కూడా 12వ తరపు ఇంటెల్ కోర్ ప్రాసెసర్లు, వేగవంతమైన గ్రాఫిక్స్ మెరుగైన బ్యాటరీ పనితీరు సస్టైయినబల్ డిజెన్ కలిగి వినియోగదారుల కోసం లెనొవో యొక్క స్మార్టర్ ఆవిష్కరణలకుతోడ్పడతాయని లెనెవో ఇండియా సేల్ హెడ్ కన్స్యూమర్ అండ్ వెస్ట్ విజయ్‌శర్మ పేర్కొన్నారు.



క్రషర్ ఏర్పాటు వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న ఊట్ల గ్రామస్థులు

## ఊట్లలో కంకర క్రషర్ మిషన్ వద్దు

**-27న ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం**

**జిన్నారం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మండలంలోని ఊట్ల గ్రామంలో కంకర మిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలో సర్వే నంబర్ 829లో కంకర క్రషర్ ఏర్పాటు కోసం ఈ నెల 27వ తారీఖున నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని గ్రామస్థులు హెచ్చరించారు. గురువారం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, మండల ఎంపిపి ఉపాధ్యక్షులు గంగు రమేష్‌లు మాట్లాడుతూ గతంలో 829 సర్వేనంబర్‌లోని 5 ఎకరాల్లో దుండిగల్ ఏర్‌ఫోర్స్ అకాడమి వారు 2010లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య డంప్‌యార్డు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. డంప్‌యార్డులో కంకర క్రషర్ ఏర్పాటు చేస్తే యార్డులోని నిర్మాణాలు కూలిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2005లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోమన్‌సింగ్ 100 మంది రైతులకు ఎకరా చొప్పున స్థలాలు కేటాయించారని గుర్తు చేశారు. సోలక్‌పల్లి రాలకత్వ శివారులో ఉన్న కంకర క్వారీతో ఊట్ల దూదిగూడ, రాంనగర్ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏర్పాటు చేయనున్న కంకర క్రషర్ ప్రాంతం గ్రామానికి సమీపంలోనే ఉందని, దీంతో గ్రామస్థులకు పలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కంకర్ క్రషర్‌ను ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధి కారులకు వినతి చేయడంతో పాటు కోర్టును ఆశ్రయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివరాజ్, ఉప సర్పంచ్ రవీందర్, మత్స్యశాఖ నాయకులు సుంకర బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెరాస హయాంలోనే అభివృద్ధి.. ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** తెరాస ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండలంలోని పీర్ల తండాలో ఎస్డీఎఫ్ నిదుల కింద రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలకు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలు, తండాలు అభివృద్ధి కొరకు రూ.20 లక్షలు మంజూరు చేశారన్నారు. గ్రామంలో మురికి కాల్వల నిర్మాణం, సీసీ రోడ్లు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ తనయుడు రమేష్‌చౌహాన్, నారాయణఖేడ్ మండల తెరాస పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్, అభిషేక్ శెట్కార్, రాజునాయక్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ గ్రామ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## అల్లాదుర్గం అభివృద్ధికి దూరం చేస్తే సహించేది లేదు

**అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు కె బ్రహ్మం**



మాట్లాడుతున్న అసెంబ్లీ సాధన కమిటీ నాయకులు

**అల్లాదుర్గం, ఆగష్టు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గం అభివృద్ధికి ఎవరైన దూరం చేస్తే సహించేది లేదని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం అన్నారు. గురువారం నాడు అల్లాదుర్గంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్లాదుర్గం కేంద్రంగా అభివృద్ధి చెందెందుకు గత కొన్ని సంవత్సరాలుగా ఏర్పాటుకు కృషిచేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అల్లాదుర్గం మండలానికి హయంలో అప్పటి జెడ్పీటీసీ మమత బ్రహ్మం ఆధ్వర్యంలో జిల్లా మంత్రి హరీష్ రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి అల్లాదుర్గం అసెంబ్లీ ఏర్పాటుకు కృషి చేయడం గత నాలుగైదు సంవత్సరాల క్రితమే అల్లాదుర్గం కేంద్రంగా నాలుగు మండలాలతో కూడిన సబ్‌డివిజన్ కార్యాలయం ప్రారంభించబడం జరిగిందన్నారు. కాని ప్రస్తుతం స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్షవల్ల అల్లాదుర్గం అభివృద్ధిలో వెనుకబడిపోవడం అధికార టీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ కార్యాలయాలు పక్కమండలానికి తరలిపోవడం చాలబాధకరమని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. నేడు పెద్దశంకర్‌పేట రెండు మండలాలతో కలిపి పెద్దశంకరంపేటలో నీటిపారుదల శాఖ కార్యాలయం ప్రారంభించడం అంటే అల్లాదుర్గం నియోజకవర్గం రాకుండా అడ్డుకున్నందుకు ప్రయత్నమేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాలుగు మండలాలతో కూడిన నీటిపారుదల శాఖ కార్యాలయం కాగా మాజీ జెడ్పీటీసీ మమత బ్రహ్మం కృషివల్ల మాజీ ఎమ్మెల్యేతో కలిసి పనులు ప్రారంభిస్తే ప్రస్తుతం ఉన్న ప్రజాప్రతినిధులు ముందు చూపు లేకోవడంతో పక్కమండలంలోకి తరలిపోవడం పెద్దశంకరంపేటలో సబ్‌డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడం అనేది భవిష్యత్తులో అల్లాదుర్గం అంసెబ్లీ నియోజకవర్గం కాకుండా అడ్డుకునే కుట్రలో భాగంగా ఇది జరుగుతుందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు, మండల ప్రజాప్రతినిధులు అల్లాదుర్గంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయాల్సిందిగా కంచరి బ్రహ్మం కోరారు. లేని పక్షంలో అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి ఆధ్వర్యంలో అల్లాదుర్గం వెనుకబాటుకుగురిచేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని ఆయన హెచ్చరించారు. అవసరమైతే అల్లాదుర్గం ప్రజాప్రతినిధులతో స్థానిక ప్రజాలతో మమెకమై నిరాహారదీక్షలు, ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నమని ఆయన హెచ్చరించారు.

## కానుకుంటలో తీరనున్న సిసి రోడ్డు సమస్య

**నేడు సిసి రోడ్డు పనులు ప్రారంభం : కార్పొరేటర్ పుష్పనగేష్**



కాలనీలో పర్యటిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ కనుకుంటా, పోలీస్ క్వాటర్స్ ముందు గత ఎన్నో సంవత్సరల నుంచి ఉన్న సిసి రోడ్డు సమస్య నేటితో ముగియనున్నదని స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలో కనుకుంటలో జీహెచ్‌ఎంసీ, ఇంజనీరింగ్, ఎలక్ట్రిసిటీ విభాగాల అధికారులతో కలిసి కార్పొరేటర్ పుష్పనగేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్డు పనులు మంజూరు అయ్యాయని, నేటి నుండి సీసీ రోడ్డు పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. అలాగే మార్గం మధ్యలో ఉన్న ఎలక్రికల్ పోల్స్ ఉన్నాయని, వెంటనే సిసి రోడ్డు పనులు ప్రారంభించముందే పోల్స్ తీసు లోపలకు జరపాలని ఎలక్ట్రిసిటీ ఎఈ సురేందర్ కి కార్పొరేటర్ ఆదేశించారు. మంచి నీటి పైప్ లైన్, డ్రేనేజీ పైప్ లైన్, స్ట్రీట్ లైట్స్ వేయించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ ప్రభు, శ్రీనివాస్, రాజు, సత్తిరెడ్డి, సాయి, గౌడ్, శ్యామ్, శ్రీను, రాజు, అసిఫ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఫ్యూచర్ జెనెరాలీ లాంగ్ టర్మ్ ఇన్కమ్ ప్లాన్

ఫ్యూచర్ జెనురాలీ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్ జిఐఎల్ఐ) తన తాజా ఉత్పాదన ఫ్యూచర్ జెనెరాలీ లాంగ్ టర్మ్ ఇన్‌కమ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఈ ఉత్పాదన సంప్రదాయక నాన్-పార్టిసిపేటింగ్ దీర్ఘకాలిక హామీపూర్వక సేవింగ్స్ ఇన్సూరెన్స్ ప్లాన్. క్రమం తప్పని దీర్ఘకాలిక ఆదాయాన్ని 50 ఏళ్ల వరకు అందిస్తాయి. ఈ సందర్భంగా ఫ్యూచర్ జెనెరాలీ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అపాయింటెడ్ యాక్చువరి, చీఫ్ రిస్క్ ఆఫీసర్ బికాశ్ చౌదరి మాట్లాడుతూ నేడు బీమీ మార్కెట్‌లో హామీపూర్వక ఆదాయ ప్లాన్‌లకు ఆదరణ పెరుగుతోదన్నారు.



నాట్కో ఫార్మా అధిపతితో సమస్యను నివృతి చేసుకుంటున్న విద్యార్థిని

## సంస్థల సామాజిక బాధ్యత ఓ సమగ్ర విధానం

**-నాట్కో ఫార్మా సీఎస్ఆర్ అధిపతి స్వాతి కాంతామణి**

**పటాన్‌చెరువు, ఆగష్టు 25, ప్రభాతవార్త:** కార్యకలాపాలను ప్రారంభించడమే సంస్థల సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కాదని, సంపూర్ణమైన, డిమాండ్-ఆధారతి, విలువ-హక్కుల-ఆధారిత విధానంగా ఉండాలని హైద్రాబాద్‌లోని నాట్కో ఫార్మా సీఎస్ఆర్ అధిపతి స్వాతి కాంతామణి అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తొలి ఏడాది విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో భాగంగా గురువారం కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ త్రూ సీఎస్ఆర్ అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. కార్పోరేట్ రంగం జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) కి తన వాటాను జోడించడం, ఉపాధి కల్పన కోసం మాత్రమే కాదని, సామాజిక అభివృద్ధిలో సైతం భాగస్వామ్యం వహిస్తుందని, సమాజాభివృద్ధికి తిరిగి ఇవ్వడంలో సీఎస్ఆర్ ఒక భాగమని పేర్కొన్నారు. ఆరోగ్యం, క్రీడల ప్రోత్సాహం, కమ్యూనిటీ ఆధారిత మౌలిక సదుపాయాలు, విద్య, జీవనోపాధి, నీరు, పరిశుభ్రత, పారిశుద్యం లాంటిరంగాలు సామాజిక సేవకు అనుగుణమైనవిగా గుర్తు చేశారు. నాట్కో ఫార్మా అందిస్తున్న పలు రకాల సేవలు, వైద్య సదుపాయాలు, పాఠశాలలు నెలకొల్పడంపై వివరించారు. ఈ సందర్బంగా విద్యార్థులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు స్వాతి నివృతి పర్చారు.

గీతం స్కూల్ ఆప్ సైన్స్ ఆధ్వర్యంలో ఏకో-ఏకదంత కార్యశాలను చరైవేతి, సినర్జీ, వెంచర్ డెవలప్‌మెంట్ సెల్, ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్‌లు సంయుక్తంగా గురువారం నిర్వహించారు. కార్యశాలలో భాగంగా విద్యార్థులతో మట్టి గణపతులును చేయించి, దానిని విక్రయించి మరో సత్కారంకోసం వ్యాయం చేయాలని సంకల్పించారు. గీతం బాలుర వసతి గృహంలో అధిక వ్యయంతో ఆధునీకరించిన సెంట్రల్ కిచెన్‌లో కళాకృతి విద్యార్థులు లైవ్ బ్యాండ్‌తో అలరించారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం సహకారం

**భారతీ నగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి**



బ్యూటీషియన్ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్‌లోని ఎంఐజి కాలనీలో నాబార్డ్ సహకారంతో ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ ట్రైనింగ్ సెంటర్‌ను గురువారం కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. మహిళలు స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధజ అవకాశాలను, నాబార్డ్ వారు అందించే సిబ్సిడీ లోన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వారికి బ్యూటీషయన్ కిట్లను పంపిణీ చేశారు. ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ ఇస్తూ వారు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాబార్డ్ జిల్లా మేనేజర్లు సుశీల్ తిమోతి, కృష్ణతేజ, ఈశ్వరాంబ, మహిళా సొసైటీ సెక్రెటరీ సత్యవతి, సర్కిల్ టీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు రాణి యాదవ్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు జ్యోతి, సెక్రటరీ కల్యాణి, మాజీ కౌన్సిలర్ నాగమణి, అన్నపూర్ణమ్మ, సంధ్య, స్వర్ణలత, బేబీ, లక్ష్మీ, మమత, రాధ, సునీత, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## శిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

**-టీవీవీ జిల్లా అధ్యక్షులు రాయికోటి నర్సింలు**

**జహీరాబాద్, ఆగష్టు 25, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని దివ్యాంగుల కోసం ఉపకరణాలు సహాయక పరికరాలను ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసే శిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని టీవీవీ జిల్లా అధ్యక్షులు రాయికోటి నర్సింలు సూచించారు. గురవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నర్సింలు మాట్లాడుతూ జిల్లా మహిళా శిశు దివ్యాంగ వయో వృద్దుల శాఖ అలింకో సౌజన్యంతో శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించేందుకు సెప్టెంబర్ 6న జహీరాబాద్ మండల పరిషత్ కార్యాలయం, మున్సిపాలిటీ, జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, మొగుడంపల్లి, కోహీర్, రాయికోడ్, మునిపల్లి మండలాల్లోని లబ్దిదారులను గుర్తిస్తామని, అందుకు దివ్యాంగులు హాజరుకావాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్సు, తహాసీల్దార్ జారీ చేసిన ఆదాయ దృవీకరణ పత్రం, రేషన్ కార్డు జిరాక్సు, వైకల్యం కనిపించేలా పాస్‌ఫోటో సైజ్ ఫోటోలుతీసుకుని శిబిరానికి హాజరుకావాలని సూచించారు.

## పది రోజులలోపు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తి కావాలి

**- పారిశుధ్య నిర్వహణ బాగుండాలి**

**- తడి, పొడిచెత్తను విడి విడిగా సేకరించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్ పాల్గొన్న అదనపు కలెక్టర్, తదితరులు

**సంగారెడ్డి బ్యూరో, ఆగష్టు 25, ప్రభాతవార్త:** అన్ని గ్రామపంచాయతీలలో వందశాతం చెత్త సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో డిఎల్‌పిఓలు, ఆర్‌డిఓలు, ఎంపీఓలతో పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు, ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఛార్జిడ్ అకౌంట్స్ తదితర అంశాలపై కలెక్టరన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పల్లె ప్రగతి ప్రస్ఫుటంగా కనిపించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని విషయాలపై ప్రజలను చైతన్య పరచాలని, ఎంపిఓలకు సూచించారు. అహ్లాద, ఆరోగ్యకరమైన వాతావరణము ఉండాలని తెలిపారు. ప్రతిరోజులు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, పొడి చెత్తను గ్రామపంచాయతీ వారిగా ఏజెన్సీతో అగ్రిమెంట్‌చేసుకొని అమ్మాలని, తడిచెత్తను సెగ్రికేషన్ చేసి కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామపంచాయతీలలో వందశాతం సెగ్రిగేషన్ జరగాలని చెప్పారు. దాతల సహకారంతో నాలుగు లేదా ఐదు గ్రామపంచాయతీలకు కలిపి ఒక బాడీ ఫ్రీజర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వైకుంఠధామంలో వైకుంఠ రథం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైకుంఠధామం కాంపౌండ్ వాల్‌పై స్లొగన్స్ రాయించాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు 10 రోజులలోగా పూర్తికావాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కలు నాటడానికి గ్రామపంచయతీ నర్సరీలలో మొక్కలు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాలు పడతున్నందున అన్ని గ్రామ పంచాయతీలలో వీలైనంత ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంపంచాయతీలో కనీసం మూడు కిలోమీటర్ల మేర మొక్కలు నాటాలని తెలిపారు. అదే విధంగా అన్ని గ్రామపంచాయతీలో పది మొక్కలు, షాపుల మందు నాటాలని, షాపు యజమానులే సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ పనులలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, డిపిఓ సురేష్ మోహన్, డిఆర్‌డిఓ శ్రీనివాసరవు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డిఎల్‌పిఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



పెన్షన్ మంజూరు పత్రాలను అందచేస్తున్న తహసీల్దార్

## పెన్షన్ మంజూరు పత్రాలు అందజేత

**పుల్కల్, ఆగష్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మంజూరు పత్రాలను లబ్దిదారులకు తహసీల్దార్ పరమేశ్వర్ అందజేశారు. మండలంలోని ఈషోజిపేట గ్రామంలో గురువారం తహసీల్దార్ మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. వృద్దులు, వితంతులు, వికలాంగులు ఇక నుంచి పెన్షను అందుకోవచ్చన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించాలి



డీఈకు వినతి పత్రం ఇస్తున్న కల్బేమల్ సర్పంచ్

**న్యాల్‌కల్, ఆగష్టు 25, ప్రభాతవార్త:** గ్రామానికి ప్రత్యేక ఫ్లీడర్ ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని మండలంలోని కల్బేమల్ గ్రామ సర్పంచ్ మహిపాల్ విద్యుత్ శాఖ డీఈ లక్ష్మి నారాయణకు వినతి చేశారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో డీఈ లక్ష్మినారాయణకు సర్పంచ్ మహిపాల్ కలిసి వినతి పత్రం అందచేశారు. వినతి పత్రం ప్రకారం గ్రామంలోని వైకుంఠధామానికి, మైనార్టీ కాలనీల్లో, బిసి బస్తీలో విద్యుత్ సరఫరా కోసం కొత్త విద్యుత్ స్థంబాలను అమర్చాలని వినతి చేశారు. గ్రామానికి ప్రత్యేక ఫ్లీడర్ ఏర్పాటు చేసి ప్రజలు మెరుగైన విద్యుత్ సౌకర్యం అం దుకునేలా సహకరించాలని సర్పంచ్ అధికారికి వినతి చేశారు.

## ఈ నెల 29న దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

**రేగోడ్, ఆగష్టు 25, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ డిపో మేనేజర్ బక్షినాయక్ ఆదేశాల మేరకు రేగోడ్ లోని మండల ఐకెపి కార్యాలయంలో ఏపీఎం సంగీత ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ, ఉదయం 11 గంటలకు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించబడుతుందని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మార్కెంటింగ్ సెల్ ఇంఛార్జి పాండు, ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ లు గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి కార్యాల యంలో దివ్యాంగులకు బస్‌మేళా నిర్వహిస్తున్నామని ఈ మేళాకు దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఒక ఫోటో, 50 రూపాయలు తమ వెంటతీసుకురాగలని వారు తెలిపారు. 3 వేల రూపాయల పెన్షన్‌దారులు బస్‌పాస్ తీసుకొని తెలం గాణ రాష్ట్రంలో 50 శాతం డిస్కౌంట్‌తో ఎక్కడైనా పర్యటిం చవచ్చని వారు తెలిపారు. రేగోడ్ మండలానికి చెందిన దివ్యాం గులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కెటింగ్ సేల్ ఇన్చార్జి పాండు తెలిపారు. ఏదైన సందేహాలు ఉంటే 9441071134, 7382830800 మొబైల్ నెంబర్‌లకు సంప్రదించాగలరని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత




నోట్ పుస్తకాలు అందజేస్తున్న విద్యార్థిని కుటుంబ సభ్యులు

**రామచంద్రాపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్‌లో చనిపోయిన విద్యార్థి జ్ఞాపకార్థంగా గురువారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. 2020-21 సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన హర్షిత 2021లో ఆరోగ్య సమస్యతో మరణించింది. ఆమె జ్ఞాపకార్థంగా తల్లిదండ్రులు విజయలక్ష్మి, నాగేశ్వర్ రావులు ప్రస్తుతం ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎ రామ్ ప్రసాద్‌తో కలిసి నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. తరగతి విద్యార్థులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షిత ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రిన్సిపల్, అధ్యాపకులు హర్షిత చదువుకున్న రోజులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## హనుమాన్ ఆలయానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహారెడ్డిరెడ్డి భూపాల్‌రెడ్డి

**కంగ్టి, ఆగష్టు 25, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని బాన్స్‌వాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ భూమిపూజ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాడాలని తల్లిదండ్రులకు సేవచేయ్యాలని ఎన్నో పుణ్యాలుచేస్తే మానవజన్మ వస్తుందని, ఈ జన్మానికి ఒక అర్థం ఉండేటట్లు నడుచుకోవాలని ప్రతి ఒక్కరికి సేవలు చేయాలని ఆయన అన్నారు. అదే విధంగా బాన్స్‌వాడ గ్రామంలో నూతనంగా నిర్మించే సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రతతో పల్లెలు ఉండాలని, ఎక్కడ కూడా మురికినీరు ఆగకుండా సిసి రోడ్డు వేసుకోవాలని డ్రైనేజీలను కట్టుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం వీటిపై ప్రత్యేక దృష్టిసారించిందని ఆయన హితవు పలికారు. గ్రామాలలో చెత్తచెదారం లేకుండా, సీజనబుల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట లతితఆంజనేయులు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్‌కె గంగారం, బాన్స్‌వాడ గ్రామసర్పంచ్ బాలయ్య, తడ్కల్ గ్రామ సర్పంచ్ గడ్డం మనోహర్, ఎంపీటీసీలు అంబాజి, శ్రీకాంత్, తెరాసా సీనియర్ మాణిక్‌రెడ్డి, అంజిరెడ్డి, మోహన్‌రావు, యాదయ్య, దత్తురావు తదితరులు పాల్గొన్నారు.